క్లుప్తంగా

ఎన్నిక సరైనది కాదు

రామచంద్రాపురం(పటాన్‌చెరు): తెల్లాపూర్ మున్సిపాలిటీ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎల్.రవీందర్ ఎన్నిక సరైన పద్ధతిలో జరగలేదని అరుణ్ గౌడ్ తెలిపారు. శుక్రవారం తెల్లాపూర్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్యకర్తలను సంప్రదించకుండా ఎల్.రవీందర్‌ను ఎలా నియమిస్తారని ప్రశ్నించారు. మాజీ అధ్యక్షుడు శ్యాంరావు కార్యకర్తలను అడగకుండా నిర్ణయం తీసుకోవడం బాధాకరమన్నారు. ఏకపక్షంగా జరిగిన ఎన్నికను తాము తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. మాజీ వార్డు సభ్యులు రాజ్‌కోటి, మాజీ ఎంపీటీసీ సభ్యులు తూర్పు శ్రీనివాస్, పాల్గొన్నారు.

రైతుల సంక్షేమమే లక్ష్యం

హత్నూర (సంగారెడ్డి): రైతుల సంక్షేమమే ప్రభుత్వం లక్ష్యమని ఎంపీపీ నర్సింలు, జెడ్పీటీసీ ఆంజనేయులు అన్నారు. శుక్రవారం హత్నూర మండలం దౌల్తాబాద్, దేవులపల్లి, బ్రాహ్మణ గుడా, నవాబుపేట, పన్యాల, లింగాపూర్, గోవిందరాజు పల్లి, సిరిపురం, నాగులదేరిపల్లి, సికిందల్లాపూర్, నస్తీపూర్, చందాపూర్, బోర పట్ల, పల్పనూర్, చింతల్చెరు, వడ్డేపల్లి, ఎల్లమ్మ గూడా, కోడి ప్యాక, నాగారం, రొయ్యపల్లి తదితర గ్రామాలలో కొనుగోలు కేంద్రాలను వారు ప్రారంభించారు. పీఏసీఎస్ చైర్మన్ దుర్గారెడ్డి, బీఆర్‌ఎస్ మండల శాఖ అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, యువత అధ్యక్షుడు కిషోర్, రైతు సమన్వయ సమితి మండల కోఆర్డినేటర్ బుచ్చిరెడ్డి పాల్గొన్నారు.

రైతులను ఆదుకోవాలి

కొండాపూర్(సంగారెడ్డి): అకాల వర్షాలతో నష్టపోయిన తమలపాకు రైతులను తక్షణమే ఆదుకోవాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు రాజయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం కొండాపూర్ మండలంలోని అనంతసాగర్‌లో రైతు సంఘం నాయకులు తమల పాకుల తోటలను పరిశీలించారు. ఈ సందర్భంగా రాజయ్య మాట్లాడుతూ గత కొంతకాలంగా దాదాపు 50 మంది రైతులు భూమిని కౌలుకు తీసుకొని తమలపాకు తోటలు వేసుకొని జీవనం సాగిస్తున్నారన్నారు. నష్టపోయిన ప్రతి రైతు కుటుంబానికి రూ.25వేల నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతులు రామచంద్రయ్య, శేఖర్, రాములు, భారతమ్మ, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

పోగొట్టుకున్న ఫోన్లు అందజేత

నారాయణఖేడ్: నారాయణఖేడ్ పట్టణానికి చెందిన ఇర్ఫాన్, కర్ణాటకలోని బీదర్‌కు చెందిన రవికుమార్ రెండునెలల క్రితం తమ మొబైల్ ఫోన్లను పోగొట్టుకున్నారు. పోలీసుశాఖ అందుబాటులోకి తెచ్చిన పోర్టల్‌లో బాధితులు దరఖాస్తు చేసుకున్నారు. దీంతో ఆ ఫోన్లను గుర్తించి బాధితులకు శుక్రవారం నారాయణఖేడ్ పోలీస్‌స్టేషన్లో ఎస్‌ఐ వెంకట్‌రెడ్డి, కానిస్టేబుల్ రమేష్ అందజేశారు.

అక్రమ నిర్మాణాల పరిశీలన

జిన్నారం(పటాన్‌చెరు): బొల్లారం మున్సిపల్ పరిధిలోగల ఎర్రకుంటలో అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయనే సమాచారం మేరకు శుక్రవారం రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులు నిర్మాణ పనులను పరిశీలించారు. కార్మిక విభాగం నేత వరప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ కుంట ఆక్రమణకు గురైనా ఎందుకు పట్టించుకోరని అధికారులను ప్రశ్నించారు. దీంతో అక్కడ చేపడుతున్న నిర్మాణ పనులను నిలిపివేసినట్టు అధికారులు చెప్పారు.

వైఎస్సార్‌టీపీలో చేరికలు

నారాయణఖేడ్: సత్తెగామ గ్రామానికి చెందిన బీఆర్‌ఎస్‌కుచెందిన పలువురు నాయకులు వైఎస్సార్ తెలంగాణ పార్టీలో శుక్రవారం చేరారు. ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు బాపు మల్‌శెట్టి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. మల్లేష్ ముదిరాజ్, అంజయ్య, యాదుల్, శ్రీను, రాజు, సురేష్, శంకర్, తదితరులు పాల్గొన్నారు.

దళారులపై చర్యలు తీసుకోవాలి

జోగిపేట(అందోల్): రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న దళిత బంధు పథకం పేరుతో కమిషన్లు వసూలు చేసే దళారులపై చర్యలు తీసుకోవాలని రాష్ట్ర వైఎస్సార్‌టీపీ అధికార ప్రతినిధి బి.సంజీవరావు పేర్కొన్నారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలో దళిత బంధు పథకం పేరుతో కమీషన్లు వసూళ్లు చేస్తున్నారని సీఎం కేసీఆర్ ప్రకటించడం ఆశ్చర్యాన్ని కలిగిస్తుందన్నారు. ఈ పథకంలో కమీషన్లు తీసుకుంటున్న వారిపై చర్యలు తీసుకోవాలన్నారు.

బాస్కెట్‌బాల్ కోచింగ్

జోగిపేట(అందోల్): జిల్లా యువజన క్రీడల అధికారి ఆదేశానుసారం మే1 నుంచి 31వరకూ బాస్కెట్‌బాల్ కోచింగ్ ఇవ్వనున్నట్టు జెడ్పీహెచ్‌ఎస్ పీఈటీ వి.బి శ్రీనివాసులు తెలిపారు. 14 సంవత్సరాల లోపు బాలబాలికలు అందోల్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో తమ పేర్లను నమోదు చేసుకోవాలని ఆయన పేర్కొన్నారు. ఆసక్తి గల వారు 9505618029, 8498976586 ఫోన్ నంబర్లలో సంప్రదించాలని వారు కోరారు.

ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

సంగారెడ్డి మున్సిపాలిటీ: చౌటకూరు మండలం పరిధిలోని కోర్పోల్‌లో శుక్రవారం వరి కొనుగోలు కేంద్రాన్ని సర్పంచ్ నరసింహారెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ముకుందం, ఐకెపి సిబ్బంది భద్రేశ్, వంశీ, వెంకట్ రెడ్డి, రాజ్ కుమార్, సిహెచ్ నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

జూనియర్ పంచాయతీ కార్యదర్శుల సమ్మె

పటాన్‌చెరు టౌన్: పటాన్‌చెరు పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయ ఆవరణంలో టెంట్ వేసుకుని సమ్మెకు దిగారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శులు నవోద్‌రెడ్డి, మౌనిక, భవాని, లక్ష్మి, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

పుల్‌కల్(అందోల్): సమస్యల సాధనకు జూనియర్ పంచాయతీ కార్యదర్శులు సమ్మె చేపట్టారు.

జిన్నారం(పటాన్ చెరు): న్యాయమైన డిమాండ్‌లను పరిష్కరించాలని కోరుతూ పంచాయతీ కార్యదర్శులు సమ్మె చేస్తున్నారు.

న్యాల్‌కల్(జహీరాబాద్): తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఎంపీపీ కార్యాలయం వద్ద టెంట్ వేసుకొని సమ్మెకు దిగారు.

జోగిపేట(జోగిపేట): సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ జూనియర్ పంచాయతీ కార్యదర్శులు సమ్మె చేపట్టారు. ఈ కార్యక్రమంలో వినీత్, కృష్ణ, సాయి, నరసింహగౌడ్, పాల్గొన్నారు.

నారాయణఖేడ్: నారాయణఖేడ్ మండల పరిషత్తు కార్యాలయం ముందు నల్లబ్యాడ్జీలు ధరించి సమ్మెలో పాల్గొన్నారు. శ్రీనివాస్, సాయి, జనార్ధన్ రెడ్డి, శివశంకర్, సంతోష్, శ్రీశైలం, పాల్గొన్నారు.

వట్‌పల్లి(అందోల్): తమ ఉద్యోగాలను క్రమబద్ధీకరించి ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని వట్‌పల్లి ఎంపిడీఓ కార్యాలయం వద్ద జూనియర్ పంచాయతీ కార్యదర్శులు నిరవధిక సమ్మె చేపట్టారు. ఈ కార్యక్రమంలో సంఘం మండల అధ్యక్షుడు బుచ్చిబాబు, బీరప్ప, సుభాష్, శేఖర్, పాల్గొన్నారు.



నారాయణఖేడ్: సమ్మె చేస్తున్న పంచాయతీ కార్యదర్శులు

జహీరాబాద్ టౌన్: తమ ఉద్యోగాలను రెగ్యులరైజ్ చేయాలని మొగుడంపల్లిలో జూనియర్ పంచాయతీ కార్యదర్శులు సమ్మె చేపట్టారు. సంఘీభావం తెలిపిన వారిలో మల్లేష్‌గౌడ్, నరసింహ్మ, సంగయ్య స్వామి, విజయశాంతి తదితరులు ఉన్నారు.

సదాశివపేట రూరల్ (సంగారెడ్డి): పంచాయతీ కార్యదర్శుల సమస్యలను ప్రభుత్వం సానుభూతితో వెంటనే పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు ప్రవీణ్ కుమార్ డిమాండ్ చేశారు.

ఝరాసంగం(జహీరాబాద్): గ్రామపంచాయతీలో విధులు నిర్వహిస్తున్న తమకు వెంటనే రెగ్యులరైజేషన్ చేయాలని జూనియర్ పంచాయతీ కార్యదర్శులు కోరారు.

జహీరాబాద్: యూనియన్ అధ్యక్షుడు జి.బీరప్ప పాల్గొన్నాడు. శృతి, మక్సూద్, స్వరాజ్, శివకుమార్, దత్తారెడ్డి పాల్గొన్నారు.

కొండాపూర్(సంగారెడ్డి): జూనియర్ పంచాయతీ కార్మికులను రెగ్యూలరైజ్ చేయాలని ఆ సంఘం మండల అధ్యక్షుడు కిషోర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జెపీఎస్ మండల ఉపాధ్యక్షుడు వనజ కోశాధికారి లోకేష్, జనరల్ సెక్రెటరీ రజిని, కన్వీనర్ లావణ్య తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

◆ **బాలుడి వైద్యానికి ఆర్థిక సాయం**

పటాన్‌చెరు టౌన్: బాలుడి వైద్యానికి పటాన్ చెరు సీఐ వేణుగోపాల్ రెడ్డి ఆర్థిక సాయం అందజేశారు. నల్గొండ జిల్లా త్రిపురారం మండలం కోమటిగూడెం గ్రామానికి చెందిన ఎల్లంపల్లి శంకర్‌కు సంవత్సరం వయసు గల కుమారుడు గణేష్ ఉన్నాడు. బాలుడికి హైదరాబాద్ నిమ్స్‌లో గుండె ఆపరేషన్ జరిగింది. స్తోమతకు మించి డబ్బు ఖర్చు చేసుకున్న శంకర్ మెరుగైన వైద్యం కోసం ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నాడని స్నేహితుల ద్వారా తెలుసుకున్న సీఐ నిమ్స్ ఆస్పత్రిని సందర్శించి బాలుడి కుటుంబ సభ్యులకు రూ. 50వేలు సాయం అందజేశారు.

రామచంద్రాపురం(పటాన్‌చెరు): రామచంద్రాపురం పట్టణంలోని శ్రీనివాస్‌నగర్‌కాలనీలో ఓపేద ఇంట్లో జరుగుతున్న శుభకార్యానికి ఏకే ఫౌండేషన్ చైర్మన్ షేక్ అబ్దుల్ ఖదీర్ రూ.5వేల సాయం చేశారు.

◆ **నేడు డయల్ యువర్ డీఎం**

నారాయణఖేడ్: నారాయణఖేడ్ ఆర్టీసీ డిపోలో శనివారం ఉదయం 10గంటల నుంచి 11గంటల వరకు డయల్‌యువర్ డీఎం నిర్వహిస్తున్నట్లు డీఎం మల్లేశయ్య తెలిపారు. ఆర్టీసీకి సంబంధించిన సమస్యలు, మెరుగైన సేవల కోసం సలహాలు, సూచనలకు సంబంధించి 9440149896 నెంబరుకు ఫోన్‌చేయాలని కోరారు.

◆ **ప్రత్యేక పూజలు**

రామచంద్రాపురం(పటాన్‌చెరు): బీహెచ్‌ఈఎల్ టౌన్‌షిప్‌లోని శ్రీవెంకటేశ్వర స్వామి ఆలయంలో బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీవెంకటేశ్వర మూలమంత్ర హోమం, స్వామి వారికి ప్రత్యేక అలంకరణ, శ్రీమహాలక్ష్మీ అమ్మవారికి 108కేజీల కుంకుమ, పసుపుతో ప్రత్యేక కుంకుమార్చన నిర్వహించారు.

28పిటిసి23 కుంకుమార్చనలో భక్తులు

◆ **కంటి వెలుగు ప్రారంభం**

కల్హేర్(నారాయణఖేడ్): పేదల సంక్షేమమే బీఆర్‌ఎస్ ప్రభుత్వ ధ్యేయమని ఆత్మ చైర్మన్ రాంసింగ్, ఎంపీపీ గుర్రపు సుశీల అంజయ్య తెలిపారు. శుక్రవారం కల్హేర్‌లో కంటి వెలుగు ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కోఆప్షన్ ఎంఏ ఘని, సర్పంచ్ పెరుమాండ్ల లచ్చవ్వ, పీఏసీఎస్ చైర్మన్ గంగారెడ్డి, బాలయ్య పాల్గొన్నారు.

వట్‌పల్లి(అందోల్): ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలుచేస్తున్న కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలని జెడ్పీటీసీ పత్రి అపర్ణ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని పల్వట్ల గ్రామంలో కంటి వెలుగు శిబిరం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రాఘవేందర్, ఎంపీడీఓ జగదీశ్వర్, పీఏసీఎస్ చైర్మెన్ వినోద్‌గౌడ్, ఎంపీఓ యూసుఫ్ తదితరులు పాల్గొన్నారు.

◆ **డిప్యూటీ తహసీల్దార్ బదిలీ**

సంగారెడ్డి టౌన్: సంగారెడ్డి మండల నూతన డిప్యూటీ తహసీల్దార్‌గా ఎస్ మల్లేశం శుక్రవారం ఉద్యోగ బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ విధులు నిర్వహించిన డిప్యూటీ తహసీల్దార్ సదత్ అలీ జహీరాబాద్ ఆర్డీవో కార్యాలయానికి బదిలీపై వెళ్లారు.

◆ **వినాయక నగర్‌లో ముఖాముఖి**

రామచంద్రాపురం(పటాన్‌చెరు): రామచంద్రాపురం డివిజన్ పరిధిలోని వినాయకనగర్ కాలనీలో శుక్రవారం ముఖాముఖి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ పుష్పనగేష్, జీహెచ్‌ఎంసీ ఉప కమిషనర్ బాలయ్యలు పాల్గొన్నారు.

◆ **పేదల భూములు క్రమబద్ధీకరించాలి**

జిన్నారం(పటాన్‌చెరు): పేదల భూములను క్రమబద్ధీకరించాలని బీజేపీ బొల్లారం మున్సిపల్ అధ్యక్షుడు ఆనంద్‌కృష్ణారెడ్డి పేర్కొన్నారు. భూములను క్రమబద్ధీకరించకపోవడాన్ని నిరసిస్తూ ఆయన బొల్లారం నుంచి జిన్నారంలోని తహసీల్దార్ కార్యాలయం వరకూ పాదయాత్ర చేపట్టారు. ఈ పాదయాత్రను మహిళా నాయకురాలు గోదావరి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆనంద్‌కృష్ణారెడ్డి మాట్లాడుతూ బొల్లారం మున్సిపల్ పరిధిలో 2014లో ప్రభుత్వ భూముల్లో నిర్మాణాలు చేసుకున్న నిరుపేదలు జీవో నెంబర్ 59 కింద క్రమబద్ధీకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ సాయి, రవీందర్‌రెడ్డి, శారద పాల్గొన్నారు.

◆ **ఆర్టీసీ బస్సుల్లోనే సురక్షిత ప్రయాణం**

నారాయణఖేడ్: ఆర్టీసీ బస్సుల్లోనే సురక్షిత ప్రయాణం సాధ్యమని టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు నాగారం శ్రీనివాస్ అన్నారు. నారాయణఖేడ్ ఆర్టీసీ డిపోలో డ్రైవర్లు, కండక్టర్లకు ఛాలెంజ్ ఫర్ ట్రెయినింగ్ పేరిట శిక్షణా కొనసాగింది. దీనికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ నిజాం కాలంలో పుట్టిన ఆర్టీసీ అప్పటి నుంచి అంచెలంచెలుగా ఎదుగుతూ ప్రయాణికులను గమ్యస్థానాలకు చేరుస్తోందన్నారు. ట్రాఫిక్ అసిస్టెంట్ మేనేజర్ ప్రవీణ్‌కుమార్, మార్కెటింగ్‌సెల్ ఇన్‌చార్జి పాండు పాల్గొన్నారు.

◆ **ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలి**

కొండాపూర్(సంగారెడ్డి): ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి జయరాజు డిమాండ్ చేశారు. శుక్రవారం సంగారెడ్డిలోని కేవల్‌కిషన్ భవన్‌లో సీపీఎం ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జయరాజు మాట్లాడుతూ జిల్లాలో అకాల వర్షాలకు దెబ్బతిన్న పంటలను అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలన చేయాలని డిమాండ్ చేశారు. యాదవ రెడ్డి, నర్సింలు, అశోక్ పాల్గొన్నారు.

◆ **నేడు ఖేడ్‌లో జాబ్‌మేళా**

నారాయణఖేడ్: నారాయణఖేడ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శనివారం మెగా జాబ్‌మేళా నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ కె.వెంకటేశ్వర్లు తెలిపారు. జాబ్‌మేళాలో అనేక మల్టీనేషనల్ కంపెనీలు పాల్గొననున్నాయని అన్నారు. డిగ్రీ ఉత్తీర్ణులు, డిగ్రీ చివరి సంవత్సరం చదువుతున్న వారు, బీటెక్ విద్యార్థులు కూడా అర్హులని పేర్కొన్నారు. ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 4గంటల వరకు కొనసాగుతుందన్నారు.

◆ **అకాల వర్షంతో రైతన్నలకు నష్టం**

ఝరాసంగం(జహీరాబాద్): అకాల వర్షానికి రైతన్నకు తీవ్ర నష్టం వాటిల్లింది. గురువారం రాత్రి ఝరాసంగంలో కురిసిన వర్షానికి మామిడికాయలు నేలరాలాయి. జొన్న, మొక్కజొన్న పంటలకు నష్టం వాటిల్లింది.

◆ **ఆర్మీలో చేరేవారికి ఉచిత శిక్షణ**

నారాయణఖేడ్: ఇండియన్ ఆర్మీలో చేరాలనుకునే మనూరు, నారాయణఖేడ్, రేగోడ్, రాయికోడ్, వట్‌పల్లి మండలాలకు చెందిన యువకులకు రాయిపల్లిలో భవిష్యభారత్‌సంస్థ ఆధ్వర్యంలో రెండునెలల ఉచిత శిక్షణతో పాటు వసతి కల్పిస్తారని నారాయణఖేడ్ ఎస్‌ఐ వెంకట్‌రెడ్డి తెలిపారు. ఆసక్తి గల యువకులు ఇస్లాంపూర్‌లోని భవిష్యభారత్ సంస్థ కార్యాలయంలో వచ్చేనెల 2వ తేదీలోపు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

◆ **కషాయాల తయారీపై శిక్షణ**

జహీరాబాద్: వడ్డి గ్రామ మహిళా రైతులకు సేంద్రీయ ఎరువులు, కషాయాల తయారీపై శిక్షణ ఇచ్చారు. శుక్రవారం డీడీఎస్-కేవీకేల ఆధ్వర్యంలో పంటల యాజమాన్య శాస్త్రవేత్త వి.రమేశ్ అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు కో-ఆర్డినేటర్ వినయ్‌కుమార్, నర్సమ్మ, రైతులు పాల్గొన్నారు.

◆ **మైనార్టీ కార్పొరేషన్ ఇంటర్వ్యూలు**

జోగిపేట(అందోల్): అందోల్ జోగిపేట మున్సిపాలిటీ పరిధిలోని మైనారిటీ కార్పొరేషన్ 2022-23 సంవత్సరానికి గాను దరఖాస్తు చేసుకున్న నిరుద్యోగ యువతకు మునిసిపల్ కమిషనర్ తిరుపతి ఆధ్వర్యంలో ఇంటర్వ్యూలు శుక్రవారం నిర్వహించారు. మొత్తం 163 మంది సభ్యులు దరఖాస్తు చేసుకోగా 108 మంది సభ్యులు హాజరయ్యారు. ఈ సమావేశానికి యూనియన్ బ్యాంక్ మేనేజర్ రమేష్, ఫీల్డ్ ఆఫీసర్ గిరిబాబు, నరేష్ మెప్మా అధికారి బిక్షపతిలు పాల్గొన్నారు.

◆ **కూలిన గోడ**

జహీరాబాద్: జహీరాబాద్‌లోని తహసీల్దార్ కార్యాలయ ప్రహరీ గోడపై చెట్టు పడడంతో ముందు భాగం కూలింది. శుక్రవారం కార్యాలయ ఆవరణలో విద్యుత్ తీగలకు తగులుతున్న చెట్ల కొమ్మలను జేసీబీ సహాయంతో తొలగిస్తున్న క్రమంలో ప్రహరీ గోడకు తగలడంతో కూలిపోయినట్లు సమాచారం.

◆ **నిష్పక్షపాతంగా వ్యవహరించాలి**

జోగిపేట(అందోల్): పోలీసులు నిష్పక్షపాతంగా వ్యవహరించాలని, ఫ్లెక్సీ వివాదం సంఘటనలో బీఆర్‌ఎస్ వారిపై కేసు నమోదు చేయకుండా కేవలం ఏకపక్షంగా తనపై కేసు నమోదు చేయడం సరికాదని మున్సిపల్ కౌన్సిలర్ చిట్టిబాబు అన్నారు. శుక్రవారం కౌన్సిలర్లు సురేందర్‌గౌడ్, డాకూరి శంకర్, హరికృష్ణాగౌడ్, రంగ సురేశ్‌లతో కలిసి ఎస్‌ఐ సామ్యానాయక్‌తో మాట్లాడారన్నారు. వెంటనే బీఆర్‌ఎస్ నాయకుడిపై కేసు నమోదు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. మాజీ కౌన్సిలర్ ప్రదీప్‌గౌడ్, ఎర్రారం మాజీ సర్పంచ్ ప్రభాకర్‌రెడ్డి, అక్సాన్‌పల్లి సొసైటీ చైర్మన్ నరేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

◆ **బసవభవన్ నిర్మాణానికి శంకుస్థాపన**

కంది(సంగారెడ్డి): మండలంలోని కాశీపూర్‌లో నిర్మించనున్న బసవ భవన్ నిర్మాణానికి రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి హరీశ్‌రావు శంకుస్థాపన చేయనున్నట్లు సర్పంచ్ విమలావీరేశం శుక్రవారం తెలిపారు. శనివారం మధ్యాహ్నం 2:30లకు శంకుస్థాపన చేస్తారన్నారు.

◆ **దశలవారీగా వార్డుల అభివృద్ధి**

సదాశివపేట(సంగారెడ్డి): దశలవారీగా పట్టణంలోని అన్ని వార్డులకు నిధులు కేటాయించి అభివృద్ధి పనులు చేపడతామని మున్సిపల్ కమిషనర్ ఎస్. కృష్ణారెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం పట్టణంలోని 4వ వార్డులో రూ.26లక్షల నిధులతో సీసీ రోడ్లు, సీసీ డ్రైయినేజీ పనులకు శంకుస్థాపన చేశారు.

దేశానికే ఆదర్శం సంక్షేమ పథకాలు

పటాన్‌చెరు: సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. శుక్రవారం పటాన్‌చెరు పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో 62 మందికి కల్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. ఎంపీపీ సుష్మా శ్రీ వేణుగోపాల్ రెడ్డి, జెడ్పీటీసీ సుప్రజా వెంకట్ రెడ్డి, పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌లో చేరిక

సంక్షేమ పథకాలకు ఆకర్షితులై వివిధ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు బీఆర్‌ఎస్‌లో చేరుతున్నారని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు.



చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి

అమీన్‌పూర్ మున్సిపల్ పరిధిలోని ఇసుక బావి కాలనీకి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు నర్సింగ్ రావు 40మంది కార్యకర్తలతో శుక్రవారం శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే సమక్షంలో పార్టీలో చేరారు. వారందరికీ పార్టీ కండువాలు కప్పి సాధారంగా ఆహ్వానించారు. మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి, పాల్గొన్నారు.

'పెట్టుబడిదారులకు కొమ్ముకాస్తున్న కేంద్రం'

జహీరాబాద్ టౌన్: కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం పెట్టుబడు దారులకు కొమ్ముకాస్తూ పేదల జీవితాలతో ఆడుకుంటుందని సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు ఈటీ నర్సింహ్మ ఆరోపించారు. సీపీఐ ఆధ్వర్యంలో చేపట్టనున్న ఇంటింటీ కార్యక్రమం శుక్రవారం పట్టణంలోని బాగారెడ్డి పల్లిలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నర్సింహ్మ ఇంటింటికెళ్లి కేంద్రం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను వివరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు వి. ప్రకాష్, డివిజన్ కార్యదర్శి నర్సింలు, మహబూబ్, అజారోద్దీన్ పాల్గొన్నారు.

పేదలకు డబుల్ బెడ్రూం ఇవ్వాలి

సంగారెడ్డి మున్సిపాలిటీ: ప్రభుత్వం అర్హులైన పేదలందరికీ డబుల్ బెడ్రూం ఇళ్లు ఇవ్వాలని వైయస్సార్ తెలంగాణ పార్టీ సంగారెడ్డి అసెంబ్లీ కోఆర్డినేటర్ సాయినాథ్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం సంగారెడ్డిలో ఏర్పాటుచేసిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సదాశివపేటలో డబుల్ ఇళ్ల పంపకాల్లో అక్రమాలు చోటు చేసుకున్నాయని దీనిపై ఉన్నతాధికారులు పూర్తిస్థాయి విచారణ జరపాలని ఆయన డిమాండ్ చేశాడు. ఎన్నో ఏళ్లుగా సంవత్సరాల తరబడి అద్దె ఇళ్లలో గుడిసెలు వేసుకొని నివాసం ఉంటున్న వారికి ఇల్లు రాలేదని బీఆర్‌ఎస్ నాయకులు చెప్పిన వారికి ఇళ్లు ఇచ్చారని ఆయన ఆరోపించారు. సంగారెడ్డిలోని ప్రభుత్వ ఆస్పత్రిలో రోగుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న వైద్యులపై చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్‌ఆర్ తెలంగాణ పార్టీ జిల్లా యూత్ కోఆర్డినేటర్ ఆనంద్ గౌడ్, జిల్లా యూత్ వైస్ ప్రెసిడెంట్ సతీష్, ఎల్లయ్య, మైపాల్, మహేష్, సత్యనారాయణ, సురేష్ తదితరులు పాల్గొన్నారు.